సంగమయుగి రాజకుమారుల నుండి భవిష్య విశ్వరాజ్యాధికారులు 18-11-93

స్నేహసాగరుడైన అవ్యక్త బాప్‌దాదా తన స్నేహి రాజాబిడ్డలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు పిల్లలందరి మనోభిరాముడైన బాబా నలువైపుల ఉన్న తన రాజాబిడ్డలందరిని చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ మనోభిరాముని యొక్క లాలనకు పాత్రులు. ఈ దివ్య లాలన, పరమాత్మ లాలన కోట్లలో కొద్దిమంది భాగ్యవాన్ ఆత్మలకు మాత్రమే లభిస్తుంది. అనేక జన్మల నుండి ఆత్మల లాలన లేదా మహానాత్మల లాలన అనుభవం చేసుకున్నారు. ఇప్పుడు ఈ ఒక్క అలౌకిక జన్మలోనే పరమాత్మ ప్రేమ లేదా లాలన అనుభవం చేసుకుంటున్నారు. ఈ దివ్య లాలన ద్వారా రాజాబిడ్డలుగా అయ్యారు. అందువలన మనోభిరాముడైన బాబాకి కూడా అలౌకిక గర్వం ఉంది నా ప్రతి బిడ్డ రాజాబిడ్డ అని. రాజులే కదా? ప్రజలు కాదు కదా? అందరు మీ టైటిల్ ఏమి చెప్తారు? రాజయోగి. అందరు రాజయోగులేనా లేదా ఎవరైనా ప్రజాయోగులు కూడా ఉన్నారా? అందరు రాజయోగులైపోతే ప్రజలు ఎక్కడి నుండి వస్తారు? రాజ్యం ఎవరిపై చేస్తారు? ప్రజలు కావాలి కదా? మరయితే ఆ ప్రజాయోగులు ఎప్పుడు వస్తారు? రాజాబిడ్డలు అంటే ఇప్పుడు కూడా రాజులు మరియు భవిష్యత్తులో కూడా రాజులు. డబల్ రాజ్యం. కేవలం భవిష్య రాజ్యమే కాదు, భవిష్యత్తు కంటే ముందు ఇప్పుడు స్వరాజ్యాధికారులుగా అయ్యారు. మీ స్వరాజ్యం యొక్క కార్యవ్యవహారాలను పరిశీలించు కుంటున్నారా? ఒకే రాజ్యం, ఒకే ధర్మం, సుఖము, శాంతి, సంపత్తితో సంపన్నరాజ్యం అని భవిష్య రాజ్యం గురించి మహిమ చేస్తారు కదా! అదేవిధంగా ఓ స్వరాజ్యాధికారి రాజులూ! స్వరాజ్యం యొక్క రాజ్యంలో కూడా ఈ అన్ని విషయాలు సదా ఉంటున్నాయా?

ఒకే రాజ్యం అంటే సదా రాజ్యం అంతటిపై అంటే కర్మేంద్రియాలు అన్నింటిపై ఆత్మ అయిన మీ రాజ్యం ఉంటుందా లేక మధ్యమధ్యలో స్వరాజ్యానికి బదులు పరరాజ్యం అధికారం చేయటం లేదు కదా! పరరాజ్యం అంటే మాయారాజ్యం. పరరాజ్యానికి గుర్తు - పరాధీనం అయిపోతారు. స్వరాజ్యానికి గుర్తు - సదా శ్రేష్టఅధికారాన్ని అనుభవం చేసుకుంటారు. పరరాజ్యం పరాధీనంగా, పరవశం చేసేస్తుంది. ఎప్పుడైనా ఏ ఇతర రాజు అయినా ఏ రాజ్యంపైన అయినా అధికారాన్ని పొందితే మొదట ఆ రాజ్యం యొక్క రాజునే బందీగా చేస్తారు అంటే పరాదీనం చేస్తారు. కనుక ఒకే రాజ్యం ఉందా? అని పరిశీలన చేసుకోండి. లేదా మధ్యమధ్యలో మాయా రాజ్యాధికారి, స్వరాజ్యాధికారి రాజులైన మిమ్మల్ని లేదా మీ కర్మేంద్రియాల రూపి కార్య వ్యవహారకులను పరవశం చేసుకోవటంలేదు కదా? ఒకే రాజ్యం ఉందా లేదా రెండు రాజ్యాలు ఉన్నాయా? స్వరాజ్యాధికారులైన మీ నియమానుసారంగా, ఆజ్ఞ ప్రకారంగా రాజ్యం నడుస్తుందా లేదా మధ్యమధ్యలో మాయ యొక్క ఆజ్ఞ కూడా నడుస్తుందా?

దీనితో పాటు ఒకే ధర్మం. ధర్మం అంటే ధారణ. స్వరాజ్యం యొక్క ఒకే ధర్మం లేదా ధారణ ఏమిటి? “పవిత్రత”. మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కాలు అన్ని రకాలుగా పవిత్రత ఉండాలి దీనినే ఒకే ధర్మం అంటే ఒకే ధారణ అని అంటారు. స్వప్నమాత్రంగా లేదా సంకల్పమాత్రంగా కూడా అపవిత్రత అంటే రెండవధర్మం ఉండకూడదు. ఎందుకంటే ఎక్కడ

Created by Universal Document Converter

పవిత్రత ఉంటుందో అక్కడ అపవిత్రత అంటే వ్యర్థం లేదా వికల్పాలు నామమాత్రంగా కూడా ఉండవు. ఈవిధమైన సమర్థ చక్రవర్తిగా అయ్యారా? లేదా బలహీన రాజులా? లేదా అప్పుడప్పుడు బలహీనంగా, అప్పుడప్పుడు సమర్థ చక్రవర్తులుగా ఉంటున్నారా? ఎటువంటి రాజులు? ఇప్పటి ఈ ఒక్క చిన్న జన్మలోనే రాజ్యం నడిపించలేకపోతే 21 జన్మల రాజ్యాధికారాన్ని ఎలా పొందుతారు? సంస్కారం ఇప్పుడు నిండుతుంది. ఇప్పటి శ్రేష్టసంస్కారాల ద్వారానే భవిష్య ప్రపంచం తయారవుతుంది. ఇప్పటి ఒకే రాజ్యం, ఒకే ధర్మం యొక్క సంస్కారం భవిష్య ప్రపంచానికి పునాది.

పరిశీలన చేసుకోండి - సుఖము, శాంతి, సంపత్తి అంటే సదా హద్దులోని ప్రాప్తుల ఆధారంగా సుఖం ఉందా లేదా ఆత్మిక అతీంద్రియసుఖ సంపన్న, పరమాత్మ సుఖమయ రాజ్యం ఉందా? అని. సాధనాలు లేదా సౌకర్యాలు లేదా గౌరవం ఆధారంగా సుఖం యొక్క అనుభూతి ఉందా లేదా పరమాత్మ అధారంగా లభించిన అతీంద్రియ సుఖమయ రాజ్యం ఉందా? అదేవిధంగా అఖండశాంతి అంటే ఏ రకమైన అశాంతి పరిస్థితి అఖండ శాంతిని ఖండితం చేయటంలేదు కదా? అశాంతి యొక్క తుఫాను చిన్నది అయినా, పెద్దది అయినా కానీ స్వరాజ్యాదికారికి తుఫాను కూడా అనుభవీగా చేసేటందుకు, ఎగిరేకళ యొక్క కానుకగా అయిపోతాయి, తుఫాను కూడా సహాయం (లిఫ్ట్) చేసే బహుమతి (గిఫ్ట్) అయిపోతుంది. దీనినే అఖండశాంతి అంటారు. మరయితే అఖండ శాంతిమయ రాజ్యం ఉందా? అని పరిశీలించుకోండి.

అలాగే సంపత్తి అంటే స్వరాజ్యం యొక్క సంపత్తి ఏమిటంటే జ్ఞానము, గుణాలు మరియు శక్తులు. ఈ సర్వ సంపత్తులతో సంపన్నం అయిన స్వరాజ్యాధికారులేనా? సంపన్నతకు గుర్తు - సంపన్నత అంటే సదా సంతుష్టత, అప్రాప్తి యొక్క గుర్తులు ఉండవు. హద్దులోని కోరికలతో అవిద్యగా ఉంటారు వీరినే సంపత్తివంతులు అని అంటారు. రాజు అంటేనే దాత అని అర్థం. ఒకవేళ హద్దులోని ప్రాప్తి కావాలనే కోరిక వస్తే అప్పుడు వారు రాజుకి బదులు బికారి అనగా అడిగేవారుగా అయిపోతారు. అందువలన మీ స్వరాజ్యాధికారాన్ని బాగా పరిశీలించుకోండి - నా స్వరాజ్యం ఒకే రాజ్యం, ఒకే ధర్మంతో, సుఖము,శాంతి సంపన్నంగా తయారైందా? అని. లేక ఇప్పటికీ తయారవుతూ ఉందా? రాజుగా తయారవుతూ ఉన్నప్పుడు, రాజ్యాధికారి స్థితి లేకపోతే ఆ సమయంలో మీరు ఎవరు? ప్రజలుగా అవుతారా లేక ప్రజలు కాదు, రాజూ కాదా? మధ్యరకంగా ఉండిపోతారా? ఇప్పుడు మధ్యరకంగా ఉండకండి. అంతిమంలో తయారైపోతాము అని కూడా అనుకోకండి. చాలా సమయం యొక్క రాజ్యభాగ్యం పొందాలంటే చాలా సమయం స్వరాజ్యాధికారిగా అవ్వాలి. చాలా సమయం యొక్క స్వరాజ్యం యొక్క ఫలమే చాలా సమయం యొక్క రాజ్యాన్ని ఇస్తుంది. పూర్తి సమయం యొక్క రాజ్యాదికారి అవ్వడానికి ఆధారం - వర్తమాన సదాకాలిక స్వరాజ్యం అర్థమైందా? ఎప్పుడు సోమరిగా ఉండిపోకూడదు. అయిపోతుంది, అయిపోతుంది అని అంటూ ఉండకూడదు. చేస్తూ ఉండాలి. బాప్‌దాదాని చాలా మధుర విషయాలతో సంతోషపెట్టేస్తున్నారు. రాజుకి బదులు చాలా పెద్ద న్యాయవాదులుగా అయిపోతున్నారు. ఎలాంటి లా పాయింట్స్ చెప్తున్నారంటే అవి విని బాబా కూడా నవ్వుకుంటున్నారు. న్యాయవాదిగా అవ్వటం మంచిదా లేదా రాజుగా అవ్వటం మంచిదా? చాలా తెలివితో వాదిస్తున్నారు. ఇప్పుడు వాదించడం వదిలేయండి, రాజాబిడ్డలుగా అవ్వండి. బాబుకి పిల్లలంటే స్నేహం కనుకనే అన్ని

Created by Universal Document Converter

వింటూ - చూస్తూ కూడా నవ్వుకుంటూ ఉంటారు. ఇప్పుడింకా ధర్మరాజుకి పని చెప్పటం లేదు. స్నేహం అందరినీ నడిపిస్తూ ఉంది. స్నేహం ఉన్న కారణంగానే వచ్చారు కదా! కనుక ఆ స్నేహానికి బదులుగా బాప్‌దాదా కూడా కోటానుకోట్ల రెట్లు స్నేహాన్నిస్తున్నారు. దేశవిదేశాలలో ఉన్న పిల్లలందరు స్నేహమనే విమానం ద్వారా మధువనానికి చేరుకున్నారు. బాప్‌దాదా మిమ్మల్ని అందరినీ సాకారరూపంలో మరియు స్నేహ స్వరూపంలో పిల్లలందరినీ చూస్తున్నారు. మంచిది.

స్నేహంలో లీనమై ఉన్న సమీప పిల్లలందరికీ, స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారి అయ్యే శ్రేష్ఠాత్మలకు, సర్వప్రాప్తులతో సంపన్న శ్రేష్ఠ సంపత్తివంతులైన విశేషాత్మలకు, సదా ఒకే ధర్మం, ఒకే రాజ్యాన్ని కలిగి ఉండే స్వరాజ్యాధికారి, బాబా సమాన భాగ్యవాన్ ఆత్మలకు భాగ్యవిధాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

సహజసిద్ధిని పొందేటందుకు జ్ఞానస్వరూప ప్రయోగిఆత్మగా అవ్వండి 25-11-93

యోగ ప్రయోగం యొక్క విధిని నేర్పించే జ్ఞానదాత బాబా తన జ్ఞాని ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు జ్ఞానదాత, వరదాత తన జ్ఞాని ఆత్మలను, యోగి ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ జ్ఞానస్వరూపంగా మరియు యోగయుక్తంగా ఎంత వరకు అయ్యారు? అని. జ్ఞానం వినటం మరియు వినిపించడానికి నిమిత్తంగా అయ్యారా లేదా జ్ఞానస్వరూపంగా అయ్యారా? సమయానుసారం యోగం జోడించేవారిగా అయ్యారా లేదా సదా యోగి జీవితం అంటే ప్రతి కర్మలో యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండే స్వతహాగా మరియు సదా యోగిగా అయ్యారా? ఏ బ్రాహ్మణాత్మనైనా మీరు జ్ఞానియేనా? యోగియేనా? అని అడిగితే ఏమంటారు? అందరూ జ్ఞాని మరియు యోగిలే కదా? జ్ఞానస్వరూపంగా అవ్వటం అంటే ప్రతి సంకల్పం, మాట మరియు కర్మ సమర్ధంగా ఉంటాయి, వ్యర్ధం సమాప్తి అయిపోతుంది. ఎందుకంటే ఎక్కడ సమర్ధం ఉంటుందో అక్కడ వ్యర్ధం అనేది ఉండలేదు. వెలుగు మరియు చీకటి రెండూ కలిసి ఉండవు కదా అలాగే జ్ఞానం అంటే ప్రకాశం, వెలుగు మరియు వ్యర్ధం అంటే చీకటి. వర్తమాన సమయంలో వ్యర్ధాన్ని సమాప్తి చేసుకునే ధ్యాస పెట్టుకోవాలి. అన్నింటికంటే ముఖ్య విషయం - సంకల్పరూపి బీజాన్ని సమర్ధంగా చేసుకోవాలి. సంకల్పం అనే బీజం సమర్ధంగా ఉంటే వాణీ మరియు కర్మ, సంబంధం సహజంగానే సమర్ధంగా అయిపోతాయి. కనుక జ్ఞానస్వరూపం అంటే ప్రతి సమయం, ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకను సమర్ధంగా ఉండాలి. యోగి ఆత్మగా అందరు అయ్యారు కానీ ప్రతి సంకల్పం స్వతహాగా యోగయుక్తంగా మరియు యుక్తీయుక్తంగా ఉండాలి దీనిలో

Created by Universal Document Converter